సిరిసిల్ల క్రైం : ఫ్రెండ్లీ పోలీసింగ్ పక్కాగా అమలు చేయాలని రాష్ట్ర డీజీపీ మహేందర్ రెడ్డి సూచించారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్పీ విశ్వజిత్ కాంపాటి, అడిషనల్ ఎస్పీ రవీందర్‌రావుతోపాటు డీఎస్పీలు వెంకటరమణ, చంద్రశేఖర్, పోలీస్ అధికారులు పాల్గొన్నారు. రాబోయే రోజుల్లో అన్ని జిల్లాలో 'టీఎస్ కాఫ్' మొబైల్ యాప్‌ను ఏర్పాటు చేస్తామని, ఆధునిక టెక్నాలజీ వినియోగంతో నేరాల నియంత్రణ, ఛేదన చేయాలని రాష్ట్ర డీజీపీ మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. కొత్త జిల్లాలో నేరస్తుల వివరాలు పూర్తిగా సేకరించాలని సూచించారు. జిల్లాలో నమోదైన నేరాల రికార్డులు, వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. త్వరలోనే టీఎస్ కాఫ్ మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తెస్తామని, ఇందుకు తగిన సమాచారం, వివరాలు సేకరించాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో ముందుండాలని సూచించారు. ఆధునిక టెక్నాలజీని వినియోగించుకొని నేరాల నియంత్రణ, ఛేదనకు కృషి చేయాలన్నారు. పాత నేరస్తుల వివరాలు, ఫొటోలు, గత నేరాల్లో పాల్గొన్న, శిక్షపడిన వ్యక్తులపై నిరంతరం నిఘా ఉంచాలన్నారు. వారి వివరాలను సేకరించాలని సూచించారు. కొత్త జిల్లాలో పోలీసులకు మెరుగైన వసతులు, సౌకర్యాలు కల్పనకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. పోలీస్‌స్టేషన్ల నిర్వహణ ఖర్చు, ఇతర అవసరాలకు ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు. సమావేశంలో అడిషన్ ఎస్పీ రవీందర్‌రావు, సిరిసిల్ల, వేములవాడ డీఎస్పీలు వెంకటరమణ, చంద్రశేఖర్, స్పెషల్ బ్రాంచి డీఎస్పీ నరహరి, బెటాలియన్ కమాండెంట్ రమేశ్, ఆర్ఐ శైలేందర్, సుబ్రమణ్యం, సీఐలు శ్రీనివాసరావు, అనిల్‌కుమార్, రవీందర్, ఎస్ఐలు ఉన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్పీ విశ్వజిత్ కాంపాటి

'రుణాల గ్రౌండింగ్ పూర్తి చేయాలి'



బ్యాంకర్ల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

సిరిసిల్ల, నమస్తేతెలంగాణ : బ్యాంకులకు కేటాయించిన రుణ లక్ష్యాలను వెంటనే పూర్తి చేయాలని, అనుకున్న సమయంలో రుణాల గ్రౌండింగ్ పూర్తి చేయాలని కలెక్టర్ కృష్ణ భాస్కర్ పేర్కొన్నారు. పొదుపు భవన్‌లో శుక్రవారం లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో బ్యాంకర్లు, అధికారులతో టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావుతో కలిసి సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ జిల్లా వార్షిక ప్రణాళికను పూర్తి స్థాయిలో అమలు చేయాలన్నారు. ప్రభుత్వ రుణాలు, పథకాల ద్వారా ఇచ్చిన రుణాలు సకాలంలో అందించాలన్నారు. వ్యవసాయ రుణాలు లక్ష్యంలో 42 శాతం ఇచ్చినట్లు, రుణాలకు పూర్తి స్థాయిలో అందజేసినట్లు చెప్పారు. చేనేత, జౌళిశాఖ ద్వారా వివిధ కార్పొరేషన్ల ద్వారా అందించే రుణాలు త్వరితగతిన ఇవ్వాలన్నారు. రుద్రంగి మండలానికి సంబంధించిన మానాలను కేడీసీసీ బ్యాంకు దత్తత ఇవ్వడం జరిగిందన్నారు. సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ సత్యజిత్, ఆర్‌బీఐ ఎల్‌డీఓ సుబ్రహ్మణ్యం, ఆంధ్రాబ్యాంక్ డీజీఎం కేవీ నాంచరయ్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

నెలఖారులోగా సర్వే పూర్తి చేయాలి

- జాయింట్ కలెక్టర్ యాస్మిన్ బాషా

కలెక్టరేట్ : అనంతగిరి ప్రాజెక్టులో భాగంగా నీట మునగనున్న గ్రామంలోని ఇండ్లను నెలఖారులోగా సర్వే నిర్వహించే అంచనాలు పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ యాస్మిన్‌బాషా అధికారులను ఆదేశించారు. పొదుపు భవన్‌లో శుక్రవారం అనంతగిరి ప్రాజెక్టు పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా ప్యాకేజీ 10 ద్వారా నిర్మిస్తున్న అనంతగిరి ప్రాజెక్టు భూసేకరణ వేగవంతం చేయాలన్నారు. అనుకున్న లక్ష్యంలోపు పనులు పూర్తి చేయాలన్నారు. ఇళ్ల అంచనాలు చేసేందుకు అటవీ, పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ, నీటిపారుదలశాఖలతో కూడిన 13 బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈనెల 11 నుంచి అంచనా ప్రక్రియను ప్రారంభించాలన్నారు. ఈ నెలఖారులోగా పూర్తి చేయాలని సూచించారు. సమావేశంలో ఆర్అండ్‌బీ ఈఈ విఘ్నేశ్వర్‌రెడ్డి, పీఆర్ఈఈ కనకరత్నం తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జేసీ యాస్మిన్‌బాషా

'ఉత్తమ ఫలితాల సాధనకు శిక్షణ తరగతులు'

సిరిసిల్లటౌన్ : పదో తరగతిలో జిల్లాను మొదటి స్థానంలో నిలిపేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకువెళ్తున్నామని జిల్లా విద్యాధికారి రాధాకిషన్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పాఠశాలలో వెనకబడిన విద్యార్థులను గుర్తించి సులభ పద్ధతిలో బోధనతో పాటు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని సిరిసిల్ల, తంగళ్లపల్లి మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఆదివారం శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సిరిసిల్ల మండలంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల(శివనగర్), ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు (నెహ్రూనగర్, వెంకంపేట, చంద్రంపేట) పాఠశాలల విద్యార్థులకు సిరిసిల్లలోని సాయికృష్ణ కల్యాణమండపంలో, తంగళ్లపల్లి మండలంలోని తంగళ్లపల్లి, తాడూరు, మండెపల్లి, నేరెళ్ల, జిల్లెల్ల, ఒబులాపూర్, బద్దెనపల్లి గ్రామాల్లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు తంగళ్లపల్లి మండల కేంద్రంలోని మార్కండేయ దేవస్థానంలో తరగతుల నిర్వహణకు ఏర్పాట్లుచేసినట్లు తెలిపారు. పరీక్షలకు విద్యార్థులు మానసికంగా ఏవిధంగా సిద్ధమవ్వాలో విషయ, మానసిక నిపుణులతో శిక్షణ ఉంటుందని తెలిపారు. అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED క్లాసిఫైడ్స్
WANTED / HEALTH CARE / REAL ESTATE / TO-LET / BUSINESS OFFER / EDUCATION

WANTED

jobs Apply Now!

★ఇంట్లో గ్యాస్ వాడే ప్రతి కుటుంబం పెట్టుబడి లేకుండా వారం వారం 10 వేలు ఆదాయం జీవితాంతం పొందే అవకాశం. స్త్రీలు, LIC, సహారా ఏజెంట్స్, నిరుద్యోగులు, నెట్‌వర్క్ లీడర్స్, రిటైర్డ్ ఎంప్లాయిస్,స్టూడెంట్స్. సంప్ర|| సెల్:9553727831,9533722921
NTK-191486

★జాబ్ గ్యారంటీ: మీ జిల్లాలలో నూతనంగా ప్రారంభించిన కం||లో పనిచేయుటకు సూ||వైజర్స్, హెల్పర్స్, ప్యాకర్స్, ITI ఆల్ ట్రేడర్స్, ఇన్‌చార్జ్‌స్, జీ: 18,000/- - 24,000/- రూం+భో|| ఫ్రీ Age: 18-35, 5th - డిగ్రీ. Ph: 9703417043/ 8367642170
NT-180

★ఆరోగ్యం మరియు ఆదాయం కావాలనుకొనే వారికి నేచురల్ & కెమికల్ ఫ్రీ అలోవెర (కలబంద) ప్రొడక్ట్స్ కంపెనీలో డిస్ట్రిబ్యూటర్‌గా గొప్ప అవకాశం. (నో ఇన్‌వెస్ట్‌మెంట్) Ph: 9010680555.
NT-197081

★ఫైనాన్స్ కంపెనీలలో సీనియర్ / జూనియర్ అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, సూపర్‌వైజర్స్, డేటా ఎంట్రీ, కలక్షన్ బాయ్స్ కావలెను. జీతం: 17,500/- to 24000/- రూం+భోజనం ఫ్రీ, Q:10th to Degree, బైక్ సౌకర్యం, M/F కావలెను. ఫోన్:7901537201, 7901537128.
NLG-10606

★అర్జంటుగా Hyd & కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రామగుండం, సిరిసిల్లలో పనిచేయుటకు A సూ|| వైజర్స్, హెల్పర్స్, ప్యాకర్స్, B.Sc కెమిస్ట్రీ, ITI(All), కం|| ఆపరేటర్స్, టెలికాలర్స్ కావలెను. జీ|| 16-18K, Q: 5th-డిగ్రీ, రూం+మీల్స్ ఫ్రీ|| సోని. Ph: 7330318573.
NT-194069



JOB'S APPLY NOW

★JSR Group Sun City యాదగిరిగుట్ట WGL హైవేలోని వెంచర్‌లలో ఎగ్జిక్యూటివ్స్ & టీం లీడర్స్ M/F కావలెను. Age 25 above జీతం+ కమీషన్+ఇన్సెంటివ్స్. సం|| 7794003727.
NTK-180399

అర్జెంటుగా కావలెను

★మీ జిల్లాలలో మాకు ఉన్న కంపెనీలలో పని చేయుటకు సూ||వైజర్స్, హెల్పర్స్, ప్యాకింగ్ బాయ్స్, టీం లీడర్స్, Q: 5th నుండి 10th, ITI, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, స్త్రీ/పు, జీ: 18K to 24K, రూం+భో|| ఫ్రీ. అనుభవం అవసరం లేదు. Ph : 9502428163/ 7793973822.
NT-189828

ASTROLOTY

★కాల సర్ప, కుజ ఇతర గ్రహ దోషాలు మీజాతకంలో ఉన్నట్లయితే తెలియజేస్తూ ఉచితంగా గ్రహ కుండలి పంపగలను. మీపేరు పుట్టిన తేది సమయం తెలుపగలరు. సంప్ర|| సెల్ : 9247131753, 9110726586 watsapp
NTK-191324

★ఓంశక్తి జ్యోతిష్యాలయం: వ్యాపారం, ఉద్యోగం, వ్యవసాయం, ప్రేమపెళ్లి సమస్యలు, సంతానం లేనివారికి, మనశ్శాంతి లక్ష్మిశాంతి, ఏ చెడు ప్రయోగాలకైన పరిష్కారం చూపబడును. Ph: 9848455863
NT-195332

టెలికాలర్స్ కావలెను

★Idea Office లో జాబ్ చేయుటకు లేడి టెలికాలర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. Near భద్రకాళి హాస్పిటల్ BeSide హుస్సేన్ చికెన్ సెంటర్, కరీంనగర్. సంప్ర|| సెల్:8074156114
NTK-196158

కావలెను

★ఇంటిలో పనిచేయుటకు పనిమనిషి కావలెను ఇంటిపని, వంటపని కొరకు పనిమనిషి/భార్య భర్తలైనవారు కావలెను. వసతి, భోజనం ఏర్పాటు చేయబడుతుంది. @knr కమాన్ చౌరస్తా సంప్ర: 8885556023
NT-00

FARM LAND FOR PLOTS

★భువనగిరి 10km దూరంలో, ఫామ్ ల్యాండ్‌లో మామిడి చెట్లు, గంధం చెట్లతో గ|| 1800 మాత్రమే, 24 నె|| EMI సౌకర్యం కలదు. Ph: 9542988848.
NT-197205

EDUCATION TRAINING

★కేంద్ర ప్రభుత్వ అనుబంధ సంస్థ HIHM ఆధ్వర్యంలో హోటల్ మేనేజ్‌మెంట్ కోర్స్ 2/3/6 నెలలలో నేర్చుకుంటూ ఉద్యోగం. 10th/ఇంటర్/డిగ్రీ(పాస్/ఫెయిల్). Ph: 8179389986.
NT-197203

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.



(Dwaraka) https://t.me/telugudailynews

సుందర పట్టణంగా సిరిసిల్ల

- ఫుట్‌పాత్‌లపై ఓపెన్ జిమ్ సౌకర్యం
- మైదానంలో మౌలిక వసతుల కల్పన
- మున్సిపల్ చైర్‌పర్సన్ సామల పావని



24వ వార్డు సందర్శనలో చైర్‌పర్సన్ సామల పావని

సిరిసిల్ల టౌన్: కార్మిక క్షేత్రమైన సిరిసిల్లను ఆహ్లాదకరమైన పరిసరాలతో సుందర పట్టణంగా నిర్మించేందుకు కృషి చేస్తున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ సామల పావని స్పష్టం చేశారు. 24వ వార్డు సందర్శనలో భాగంగా, శుక్రవారం కమిషనర్ రమణాచారితో కలిసి కళాశాల మైదానం, గోపాల్‌నగర్ వద్ద ఏర్పాటు చేస్తున్న ఓపెన్ జిమ్ ప్రాంతాలను చైర్‌పర్సన్ పరిశీలించి. మాట్లాడారు. ప్రజలకు ఆహ్లాదాన్ని అందించే పార్కుల అభివృద్ధితోపాటు ఫుట్‌పాత్‌లపై ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పార్కుల అభివృద్ధి పనులు ఇప్పటికే తుది దశకు చేరుకున్నాయనీ, త్వరలోనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. జూనియర్ కళాశాల మైదానంలో లైటింగ్, మొక్కలు, ఓపెన్ జిమ్ పరికరాలు, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని తెలిపారు. రోడ్ల వెడల్పులో భాగంగా నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఫుట్‌పాత్‌లపై గోపాల్‌నగర్, పాత బస్టాండ్, విద్యానగర్ ప్రాంతాల్లో ఓపెన్ జిమ్ పరికరాలు ఏర్పాటు చేయనున్నట్లు చైర్‌పర్సన్ పేర్కొన్నారు. మంత్రి కేటీఆర్ ప్రోత్సాహంతో చరిత్రలో లేనివిధంగా సిరిసిల్లలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయనీ, ప్రజలందరూ సహకరించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఆమె వెంట స్థానిక కౌన్సిలర్ మంచె శ్రీనివాస్, టీపీఎస్ అన్సారి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



గోపాల్‌నగర్‌లో ఫుట్‌పాత్‌పై ఏర్పాటు చేస్తున్న ఓపెన్ జిమ్



మాట్లాడుతున్న రాష్ట్ర రిసోర్స్‌పర్సన్లు

పాఠశాలల్లో తనిఖీలు

సిరిసిల్ల రూరల్: తంగళ్లపల్లి మండలంలోని పాఠశాలల్లో '3 ఆర్‌ఎస్'పై మానిటరింగ్ రిసోర్స్‌పర్సన్లు తనిఖీ చేశారు. మానిటరింగ్ కమిటీ రాష్ట్ర రిసోర్స్‌పర్సన్ కళ్యాణి, జిల్లా రిసోర్స్‌పర్సన్ సురేందర్‌రెడ్డి తంగళపల్లి మండలంలో పర్యటించారు. మొదట తంగళ్లపల్లి జడ్పీహెచ్‌ఎస్, కస్తూర్బా గాంధీ పాఠశాలలో పరిశీలించారు. మండెపల్లి శివారులోని మోడల్ స్కూల్‌ను సందర్శించి, 3 ఆర్‌ఎస్ అమలును పర్యవేక్షించారు. పాఠశాలల్లో విద్యార్థులకు బోధన తీరు, విద్యార్థుల ప్రతిభ, చదువు, రాయడం, వసతుల అమలును పర్యవేక్షించారు.

'పౌష్టికాహారం అందించాలి'

ఎల్లారెడ్డిపేట: సర్కారు బడుల్లో చదివే విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని బండలింగంపల్లి సర్పంచ్ బాల్‌రాజ్‌నర్సాగౌడ్ అన్నారు. బండలింగంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మధ్యాహ్న భోజన నిర్వహణ సిబ్బందికి ఆయన యూనిఫాం అందించి, మాట్లాడారు. సర్కారు బడుల్లో సకల సౌకర్యాలు కల్పిస్తూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నదని పేర్కొన్నారు. ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల మధ్యాహ్న భోజన నిర్వహణ సిబ్బంది దుస్తులు పంపిణీ చేసినట్లు తెలిపారు. హెచ్‌ఎం రాజేశం, వంటసిబ్బంది నర్సవ్వ, మణెవ్వ, జక్కవ్వ, భాగ్యలక్ష్మి, రాణి పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే రాక

ఇల్లంతకుంట: మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ వస్తున్నారని టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గొడుగు తిరుపతి, మీడియా ఇన్‌చార్జి అనిల్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు వల్లంపట్లలోమండల స్థాయి కబడ్డీ, వాలీబాల్ పేటీలను ప్రారంభించి వెల్జీపూర్, పెద్దలింగాపూర్ గ్రామాల్లో శ్మశానవాటికలకు భూమిపూజ చేయనున్నారని తెలిపారు. ప్రజాప్రతినిధులు పాల్గొని విజవతం చేయాలని కోరారు.

జాతీయస్థాయి పోటీలకు 'సిద్దార్థ' విద్యార్థులు

సిరిసిల్ల టౌన్: జిల్లా కేంద్రంలోని సిద్దార్థ ఇంగ్లిష్ మీడియం పాఠశాలకు చెందిన విద్యార్థులు అమరావతిలో జరుగనున్న జాతీయస్థాయి డార్జిబాల్ పోటీలకు ఎంపికైనట్లు కరస్పాండెంట్ నాగుల సంతోష్‌గౌడ్ తెలిపారు. ఈ నెల 7 నుంచి 10వ తేదీ వరకు జరిగే పోటీల్లో అండర్-17 విభాగంలో కీర్తి హర్షిత, పోచంపల్లి తిరుపతి ఎంపికవ్వగా, శుక్రవారం ఆయన వారిని అభినందించారు. ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి రాందాస్‌నాయక్, దేవత ప్రభాకర్, సుధాకర్, మదన్ పాల్గొన్నారు.

'రవాణా చట్టాన్ని సవరించాలి'

కలెక్టరేట్: మోటార్ వెహికిల్ యాక్స్‌పై కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చే సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ తెలంగాణ మజ్దూర్ యూనియన్ (టీఎంయూ) ఆధ్వర్యంలో శుక్రవారం సిరిసిల్ల ఆర్టీసీ డిపో ఎదుట బ్యాడ్జీలు ధరించి, నిరసన తెలిపారు. టీఎంయూ రాష్ట్ర కార్యదర్శి జీపీ సింగ్, డిపో చైర్మన్ ఎల్.రామ్‌రెడ్డినాయక్ మాట్లాడుతూ, రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అన్ని డిపోలలో నిరసన కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఏప్రిల్ 2017 నుంచి రావాల్సిన జీతభత్యాలు ఇప్పించాలనీ, కేంద్ర రవాణా చట్టం సవరించాలన్నారు. డిపో సెక్రటరీ డి.లక్ష్మణ్, గ్యారేజీ సెక్రటరి కొమురయ్య, టీఎంయూ కార్మికులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

ఇల్లంతకుంట: మండలంలోని రామోజీపేట ప్రభుత్వ పాఠశాల ఆవరణలో శుక్రవారం ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో కాలెండర్‌ను ఉపాధ్యాయులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో కవి, రచయిత పెద్దింటి ఆశోక్, ఉపాధ్యా సంఘం నాయకులు జయకృష్ణ పాల్గొన్నారు.

'సీపీఎస్‌ను రద్దు చేయాలి'

సిరిసిల్ల రూరల్: సీపీఎస్‌ను రద్దు చేసి, పాత విధానాన్ని వెంటనే పునరుద్ధరించాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కందుకూరి దయానంద్, బోయన్నగారి నారాయణ కోరారు. సిరిసిల్ల, తంగళ్లపల్లి మండలలాల్లోని పలు పాఠశాలల్లో సభ్యత్వాల నమోదు కార్యక్రమం నిర్వహించారు. నేరెళ్లలో ఉపాధ్యాయులతో సమావేశం అనంతరం వారు మాట్లాడారు. ఏకీకృత సర్వీస్‌రూల్స్ అమలుకు తక్షణమే చర్యలు తీసుకోవాలనీ, అన్ని కేడర్లలో బదిలీలు, పదోన్నతులు కల్పించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ బుర్ర కృష్ణప్రసాద్,వడ్లూరి రమేశ్,బూట్ల శ్రీనివాస్, మామిడాల రమేశ్,నర్ర నరోత్తంరెడ్డితోపాటు తదితరులు ఉన్నారు.



బాధితుడికి చెక్కు అందజేస్తున్న తహసీల్దార్ విజయలలిత

'సబ్బండవర్ణాల సంక్షేమమే ధ్యేయం'

వీర్నపల్లి: సబ్బండర్ణాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని తహసీల్దార్ విజయలలిత అన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం వన్‌పల్లికి చెందిన తడగొండ కొమురయ్య సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ.25వేల చెక్కు బాధితుడికి అందజేశారు. సంక్షేమ పథకాలతో పాటు పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు సర్కార్ తోడ్పాటునందిస్తున్నదని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ జయంత్, టీఆర్‌ఎస్ మండలాధ్యక్షులు గుగులోతు శ్రీరాంనాయక్, ఉపసర్పంచ్ దేవేందర్ పాల్గొన్నారు.

శబరికి తరలిన మాలధారులు

ఎల్లారెడ్డిపేట: హరిహరపుత్రుడు అయ్యప్పస్వామి దీక్షను చేపట్టిన మాలధారులు విరమణ కోసం గొల్లపల్లి నుంచి శుక్రవారం శబరికి తరలివెళ్లారు. బొప్పాపూర్, గొల్లపల్లికి చెందిన అయ్యప్ప దీక్ష చేపట్టినవారు ఇందులో ఉన్నారు. గురుస్వాములు చంద్రం, కిరణ్, రాజు, స్వామి, రాంరెడ్డి, మధుకర్, లక్ష్మణ్, సంజీవరెడ్డి, తదితరులు శబరికి తరలివెళ్లారు.

'అక్రమ లేఅవుట్‌లపై చర్యలు తప్పవు'



మండల కేంద్రంలో లే అవుట్ స్థలాలను పరిశీలిస్తున్న డీపీవో శేఖర్, తదితరులు

గంభీరావుపేట: నిబంధనలకు విరుద్ధంగా లేఅవుట్‌లు చేపడితే చర్యలు తప్పవని జిల్లా పంచాయతీ అధికారి శేఖర్ హెచ్చరించారు. మండల కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న లేఅవుట్ స్థలాలను శుక్రవారం డీపీవో పరిశీలించారు. హరిత రక్షణ కమిటీ సభ్యులకు నిర్వహించిన అవగాహన సదస్సుకు హాజరైన కలెక్టర్‌కు అక్రమ లేఅవుట్‌లపై ఎంపీటీసీ లక్కిరెడ్డి కమలాకర్‌రెడ్డి ఫిర్యాదు చేశారు. స్పందించిన కలెక్టర్ తక్షణమే విచారణ చేయాలని డీపీవోను ఆదేశించారు. ఈ సందర్భంగా డీపీవో మండల పరిషత్ కార్యాలయం పక్కన లేఅవుట్‌లను పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు 10శాతం స్థలాన్ని గ్రామపంచాయతీకి అప్పగించాలన్నారు. రోడ్లకు స్థలాలు వదిలి పాట్లు ఏర్పాటు చేసుకోవాలనీ, విరుద్ధంగా చేపడితే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆయన వెంట ఈవోపీఆర్డీ ప్రమీల, ఈవో రాజిరెడ్డి, సిబ్బంది ఉన్నారు.

విద్యార్థినికి అభినందనలు

సిరిసిల్ల రూరల్: తంగళ్లపల్లి మండలం రామన్నపల్లి పరిధిలోని ఎర్రగుంట ప్రాథమిక పాఠశాల విద్యార్థిని సొల్ల వైష్ణవి స్పెల్‌బీ పోటీల్లో ప్రతిభ కనబర్చింది. జిల్లా కేంద్రంలోని శివనగర్ ప్రభుత్వ పాఠశాలలో భారతి ఫౌండేషన్ సంస్థ నిర్వహించిన ఈ పోటీల్లో ప్రథమ బహుమతి సాధించగా, ఎంఈవో రాంచందర్‌రావు, సర్పంచ్ రాజేశ్వరి, హెచ్‌ఎం తుకారాం, ఉపాధ్యాయుడు శ్రీనివాస్, ఎస్‌ఎంసీ చైర్మన్ రమేశ్, రాజు, వార్డు సభ్యులు విద్యార్థినిని అభినందించారు.

గ్రామజ్యోతి కమిటీలకు శిక్షణ

సిరిసిల్ల రూరల్: తంగళ్లపల్లి మండలం రామచంద్రపూర్‌లో గ్రామజ్యోతి కమిటీ సభ్యులకు గ్రామాభివృద్ధి ప్రణాళికలు, స్వచ్ఛత, మరుగుదొడ్ల వినియోగం, పరిసరాల శుభ్రత, నగదు రహిత లావాదేవీలపై శిక్షణాధికారి తిరుపతి అవగాహన కల్పించారు. సర్పంచ్ టి.ప్రసూన ఉపసర్పంచ్ సంజీవ్, వార్డు సభ్యులు తదితరులు ఉన్నారు.

చెత్తబుట్టల పంపిణీ

సిరిసిల్ల రూరల్: గ్రామాల్లో స్వచ్ఛత కోసమే చెత్త బుట్టలు పంపిణీ చేస్తున్నామని సిరిసిల్ల మండలం చంద్రంపేట సర్పంచ్ పులి శ్రీనివాస్ తెలిపారు. చంద్రంపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామస్తులకు చెత్త బుట్టలు పంపిణీ చేశారు. పరిసరాలు శుభ్రంగా ఉంచుకుంటూ, తడి, పొడి చెత్తను వేర్వేరుగా గ్రామ పంచాయతీ సిబ్బందికి అందిస్తూ, స్వచ్ఛతకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సూర దేవరాయ, ఉపసర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



చెత్తబుట్టలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు

సంఘాలు-కార్యవర్గాలు

సిరిసిల్ల రూరల్: సిరిసిల్ల మండలం పెద్దబోనాలలో అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పంగ లక్ష్మణ్, ఉపాధ్యక్షుడిగా కోలపురం దేవరాజు, ప్రధాన కార్యదర్శిగా పంగ రామస్వా మి, కోశాధికారిగా గాదెపాక లింగయ్య, సహాయ కార్యదర్శిగా నేదూరి రాజమల్లును ఎన్నుకున్నా రు. కార్యవర్గాన్ని సభ్యులు అభినందించారు.

ఎల్లారెడ్డిపేట: మండలం గొల్లపల్లి గౌడసంఘాన్ని శుక్రవారం గొల్లపల్లి గౌడసంఘ భవనంలో ఎన్నుకున్నట్లు ఆ సంఘం సభ్యులు తెలిపారు. అధ్యక్షుడిగా ఆకుల నాగభూషణంగౌడ్, ఉపాధ్యక్షుడిగా పందిర్ల గణపతిగౌడ్, ప్రధాన కార్యదర్శిగా పందిర్ల సుధాకర్‌గౌడ్, కోశాధికారిగా కొండ దేవాగౌడ్, కార్యవర్గ సభ్యులుగా పాముల నర్సాగౌడ్, రంగు గణపతిగౌడ్, పోతుగంటి పర్శగౌడ్, పాముల నాగరాజుగౌడ్, ఆకుల భూపతిగౌడ్, తీగల బిక్కగౌడ్, ఆకుల హన్మగౌడ్‌ను ఎన్నుకున్నారు.

(Dwaraka) https://t.me/telugudailynews

వివిధ విభాగాల్లో ఎంపికైన క్రీడాకారులు

రెజ్లింగ్ : బీ నవ్య, లక్ష్మీ ప్రసన్న, శ్రీవాణి, రమ్య, ఆర్ మహేశ్, బీ రాజేశ్వరి (స్పోర్ట్స్ స్కూల్ కరీంనగర్), బీ చంద్రమౌళి, ఎస్ పవన్ (సాహితీ జూనియర్ కళాశాల).
బాస్కెట్‌బాల్ : ఏ జయంతి, ఎస్ వైష్ణవి, జీ సంధ్య (స్పోర్ట్స్ స్కూల్ కరీంనగర్),
జూడో : టీ మహేశ్ (స్పోర్ట్స్ స్కూల్ కరీంనగర్), **బాక్సింగ్ :** ఎస్ రస్వంతి (పారమిత హైస్కూల్).



చలో.. ఖేలో!

శిబిరానికి ఎంపికవుతా



ఖేలో ఇండియాతో క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్ రానున్నది. మొదటిసారే అర్హత పోటీలకు కరీంనగర్ నుంచి 13 మంది క్రీడాకారులు ఎంపిక కావడం గర్వకారణం. అందులో 8 మంది రెజ్లింగ్‌కు చెందిన వారే ఉండడం సంతోషంగా ఉంది. శిబిరంలో చోటే లక్ష్యంగా సాధన చేస్తున్నా. ఎంపికవుతాననే నమ్మకం ఉంది.

- బీ రాజేశ్వరి, జాతీయ క్రీడాకారిణి

కోచ్‌ల తోడ్పాటుతోనే..



కోచ్‌ల తోడ్పాడుతోనే ఖేలో ఇండియా అర్హత పోటీలకు ఎంపికయ్యాం. ప్రతిరోజూ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మెరుగైన శిక్షణ ఇస్తున్నారు. అందువల్లనే ఎక్కువ మంది క్రీడాకారులు జాతీయ పోటీల్లో ప్రతిభ చాటి ఖేలో ఇండియాకు అర్హత సాధించారు. ఇప్పుడు మరింత ఎక్కువ సమయం కేటాయించి శిక్షణ ఇస్తున్నారు. పోటీల్లో రాణిస్తామనే నమ్మకం ఉన్నది.

- నవ్య, జాతీయ క్రీడాకారిణి

ఆశయంతో సాధన చేస్తున్నా



పదో తరగతి పూర్తి కావడంతో క్రీడా పాఠశాలలో శిక్షణ తీసుకోవడం ఇబ్బందిగా మారింది. అయినా క్రీడలపై ఉన్న ఆసక్తితో బీసీ హాస్టల్‌లో ఉంటూ అంబేద్కర్ స్టేడియంలో ప్రత్యేక శిక్షణ తీసుకుంటున్నా. కోచ్ అశోక్ సార్ బాగా శిక్షణ ఇస్తున్నారు. శిబిరంలో చోటు సంపాదించడమే ఆశయంగా సాధన చేస్తున్నా.

- ఎస్ పవన్, జాతీయ క్రీడాకారుడు

గర్వంగా ఉన్నది..



ఖేలో ఇండియా శిబిరానికి ఎంపిక కావడం గర్వంగా ఉంది. ప్రైవేట్ కళాశాలలో చదువుకుంటూనే స్టేడియంలో ఇచ్చే ప్రత్యేక శిక్షణలో పాల్గొంటున్నా. క్రీడా పాఠశాలలోనే డిగ్రీ వరకు అనుమతి లభిస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే అవకాశం ఉంటుంది.

- చంద్రమౌళి, జాతీయ క్రీడాకారుడు

కరీంనగర్ స్పోర్ట్స్ : ఒలింపిక్‌లో పతకాల సాధించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'ఖేలో ఇండియా' అర్హత పోటీలకు కరీంనగర్ క్రీడాకారులు ఎంపికై సత్తా చాటారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎంపికైన 71 మందిలో కరీంనగర్ క్రీడాపాఠశాలకు చెందినవారే 12 మంది ఉండడం విశేషం. వీరితో పాటు నగరంలోని పారమిత పాఠశాలకు చెందిన విద్యార్థిని పాల్గొననున్నది.

ఎంపిక విధానం

దేశవ్యాప్తంగా జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో టాప్–8 విభాగంలో నిలిచిన వారిని గుర్తించి అర్హత పోటీలకు ఎంపిక చేస్తారు. ఢిల్లీలో ఈ నెల 31 నుంచి ఫిబ్రవరి 7 వరకు అర్హత పోటీలకు ఎంపికైన వారి మధ్య పోటీలు నిర్వహించి, ఖేలో ఇండియా శిబిరానికి ఎంపిక చేయనున్నారు. ఈ శిబిరానికి ఎంపికైన క్రీడాకారులకు ఉజ్వలమైన భవిష్యత్ ఉంటుంది. అంతర్జాతీయ స్థాయి క్రీడా శిక్షణతోపాటు ఇతర సౌకర్యాలు కల్పిస్తారు. వారికి ప్రోత్సాహకంగా ప్రతీ ఏడాది రూ.5 లక్షల స్కాలర్‌షిప్ అందజేస్తారు.

ఎంపికైనవారికి ప్రత్యేక శిక్షణ

ఖేల్ ఇండియా ఎంపిక పోటీలకు జిల్లా నుంచి అర్హత సాధించిన వారిలో 8 మంది క్రీడాకారులు రెజ్లింగ్ విభాగంలోనే ఉండడంతో స్టేడియం ప్రాంగణంలోని ఇండోర్‌లో వారికి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. సీనియర్ రెజ్లింగ్ కోచ్, జిల్లా యువజన క్రీడాశాఖాధికారి జీ అశోక్‌కుమార్ నేతృత్వంలో శిక్షణ ఇస్తున్నారు. అర్హత పోటీలకు ఎంపిక కావడం ఆనందంగా ఉందనీ, ఢిల్లీలో జరిగే శిబిరంలో ప్రతిభ చాటి ఒలింపిక్స్ భారత్‌కు పతకం సాధించడమే లక్ష్యంగా కష్టపడతామని ఎంపికైన క్రీడాకారులు చెబుతున్నారు.

సత్తా చాటుతున్నారు..



కరీంనగర్ క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీల్లో సత్తా చాటుతున్నారు. ఇప్పటికే కొందరు రాష్ట్ర స్థాయిలో బంగారు పతకాలు సాధించారు. జాతీయ పోటీల్లోనూ రజత, కాంస్య పతకాలు గెలుపొందారు. ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధుల ప్రోత్సాహంతో అన్ని సౌకర్యాలు అందుతుండడం వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 71 మంది ఎంపికకాగా, జిల్లాకు చెందిన వారే 13 మంది ఉండటం గర్వకారణం.

- జిల్లా యువజన, క్రీడాశాఖాధికారి, సీనియర్ రెజ్లింగ్ కోచ్ అశోక్‌కుమార్

కఠోర శిక్షణ తీసుకుంటున్నా



ఖేలో ఇండియా అర్హత పోటీల శిబిరానికి ఎంపిక కావడం ఆనందంగా ఉంది. రెజ్లింగ్‌లో రాష్ట్రస్థాయిలో నాలుగు బంగారు పతకాలు, జాతీయ స్థాయిలో రెండు కాంస్య పతకాలు సాధించా. జాతీయ స్థాయిలో ప్రతిభ చాటడంతో శిబిరానికి ఎంపికయ్యా. శిబిరానికి ఎంపికయ్యేందుకు కఠోర శిక్షణ తీసుకుంటున్నా.

- శ్రీవాణి, జాతీయస్థాయి రెజ్లింగ్ క్రీడాకారిణి

- 'ఖేలో ఇండియా' అర్హత పోటీలకు జిల్లా మెరికలు
- జిల్లా నుంచి అత్యధికంగా 13 మంది ఎంపిక
- శిబిరంలో సత్తా చాటేందుకు కఠోర సాధన
- ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు శిక్షణ
- ఎంపికైతే క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్





నేతన్నకు మెళకువలు

- పోటీ మార్కెట్‌కు అనుగుణంగా శిక్షణ
- ఉపాధితో పాటు సూచనలు, సలహాలు
- ప్రభుత్వ ప్రోత్సాహంపై కార్మికుల్లో హర్షం

చతికిలబడిన నేతన్నకు స్వరాష్ట్రంలో భరోసా కల్పిస్తున్న ప్రభుత్వం వృత్తిలో మెళకువలు తెలుసుకునేందుకు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నది. పాతకాలానికి స్వస్తి పలికి పోటీ మార్కెట్‌ను తట్టుకునేలా తీర్చిదిద్దుతున్నది. రాజన్నసిరిసిల్ల జిల్లాలో వేములవాడను క్లస్టర్‌గా ఏర్పాటుచేసి, ఆరు సంఘాల్లోని నేతన్నలకు 18 రోజులుగా నిపుణలైన శిక్షకుల ద్వారా వేములవాడ చేనేత సహకార సంఘంలో శిక్షణ ఇచ్చింది. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో నేత కార్మికుల్లో హర్షం వ్యక్తమవుతున్నది. - వేములవాడ, నమస్తే తెలంగాణ

రాజన్నసిరిసిల్ల జిల్లాలోని వేములవాడ, మామిడిపల్లి, హన్మాజిపేట, సిరిసిల్లలోని మహేశ్వర, మార్కండేయ, జగదాంబతో కలిపి 6 చేనేత సహకార సంఘాలు ఉన్నాయి. ఇందులో 324 మంది నేత కార్మికులు ఉండగా ఇప్పటికే దాదాపు 280 మందికి పైగా ప్రభుత్వం జియో ట్యాగింగ్ కూడా చేసింది. ఇందులో వేములవాడ చేనేత సహకార సంఘం ఏడాదికి రూ.కోటికి పైగా వ్యాపారం చేస్తుండగా, మిగితా సంఘాలు దాదాపు రూ.కోటి వరకు వస్త్రాలను తయారుచేసి విక్రయిస్తున్నాయి.

పోటీ మార్కెట్‌కు అనుగుణంగా..

నేతన్నలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు వారంలో ఒక రోజు అధికారులు, ఉద్యోగులు చేనేత వస్త్రాలను ధరించాలని రాష్ట్ర చేనేత జౌలిశాఖ మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు. 'చేనేత లక్ష్మి' లాంటి కార్యక్రమాల ద్వారా వస్త్రాల విక్రయాలను ప్రోత్సహిస్తూ వచ్చారు. అయితే ఈ ప్రాంతంలో ఎక్కువగా పాలిస్టర్, తువ్వాలలు, లుంగీలు, బెడ్‌షీట్‌లు మాత్రమే తయారుచేస్తుండగా, పాత పద్ధతిని విడనాడి పోటీ మార్కెట్ తట్టుకునేందుకు మెళకువలు నేర్పిస్తున్నారు. ఇందులో మార్కెట్‌లో డిమాండ్ ఉన్న లెనిన్, జాడ షర్ట్స్, లేపాక్షి హస్తకళకు సంబంధించిన వస్త్రాలను తయారుచేసేలా శిక్షణ ఇస్తున్నారు. ఎప్పటికప్పుడు మార్కెట్‌లో మారుతున్న విధానాలతో వినియోగదారులను ఆకట్టుకునేలా కొత్త వస్త్రాలను తయారుచేయడమే కాకుండా, ఆదాయం పెంచుకునేలా సూచనలు ఇస్తున్నారు. సాధారణ పాలిస్టర్ వస్త్రానికి రూ.20 వరకు కూలీ గిట్టుబాటు అవుతుండగా, లెనిన్ లాంటి వస్త్రాలను తయారుచేయడం ద్వారా మీటర్‌కు రూ.50 నుంచి రూ.70ల వరకు వచ్చే అవకాశం ఉండడంతో ఆ దిశగా శిక్షణ అందిస్తున్నారు. దీంతో పాటు కొత్త డిజైన్లు వేసే విధానంపైనా ప్రత్యేక డిజైనర్ల ద్వారా తరగతులు నిర్వహిస్తున్నారు. రసాయనాల ద్వారా కాకుండా వ్యాట్, రియాక్ట్, సహజమైన రంగుల ద్వారా డైయింగ్‌లోనూ శిక్షణ ఇస్తున్నారు.

శిక్షణతో పాటు ఉపాధి

నేతన్నలకు శిక్షణ ఇస్తూనే పనిదినాల్లో దినసరి వేతనాన్ని చెల్లిస్తున్నారు. ఆరు సంఘాల పరిధిలోని 40 మందికి మొదటి దశలో డైయింగ్, డిజైనింగ్‌లో శిక్షణ ఇచ్చారు. ఇందులో ప్రతి రోజూ రూ.210లు అందించగా, శుక్రవారంతో ఈ శిక్షణ ముగిసింది.

మెళకువలు నేర్పించారు



చేసే పనిలో కొత్తదానాన్ని నేర్పారు. మార్కెట్‌లో వినియోగదారుడు కోరుకునే తీరును వివరిస్తూ శిక్షణలో మెళకువలు అందించారు.

-జీ రాఘవులు, చేనేత కార్మికుడు సిరిసిల్ల

శిక్షణ ఇవ్వడం అభినందనీయం



నేతన్నను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రోత్సహించ డం సంతోషంగా ఉంది. వేతనం ఇస్తూనే శిక్షణ ఇవ్వడం అభినందనీయం.

- కొక్కుల భానుచందర్, చేనేత కార్మికుడు

శిక్షణతో పాటు ఉపాధి



కొత్త పద్ధతులు నేర్పుతూనే పనిదినాల్లో వేతనం కూడా ఇచ్చారు. చేస్తున్న పనిలోనే ఆదాయం గడించేలా శిక్షణ ఇవ్వడం సంతోషంగా ఉంది.

-లింగయ్య, చేనేత కార్మికుడు వేములవాడ



చేనేత కార్మికులకు డిజైన్‌లలో శిక్షణ ఇస్తున్న నిత్యహర్షిణి

సహజ రంగులతో శిక్షణ ఇచ్చాం



హాని కలిగించని సహజ రంగులతో కొత్త వస్త్రాల తయారీపై శిక్షణ ఇచ్చాం. తక్కువ ధరకు దొరికే రంగుల ద్వారా కలిగే హానిని వివరిస్తూనే నూతన మెళుకువలు అందించాం.

- సత్యనారాయణ, డైయింగ్ శిక్షకుడు

మార్కెట్‌కు అనుగుణంగా అవగాహన



చేస్తున్న పనిలోనే పోటీ మార్కెట్‌ను తట్టుకునే విధంగా నేతన్నలకు అవగాహన కల్పించాం. వినియోగదారుడు కోరుకునే నూతన డిజైన్లు, మార్కెట్‌లో విక్రయాలు పెంచుకునే విధంగా శిక్షణ ఇచ్చాం.

-సత్యహర్షిణి, డిజైన్ శిక్షకురాలు

మూడేళ్ళ పాటు ఇస్తాం



క్లస్టర్ పరిధిలోని నేతన్నలకు మూడేళ్ల పాటు నూతన మెళుకువలు అందిస్తాం. ఆర్థికంగా బలపడేలా తయారుచేస్తాం. ఎక్కువ ఆదాయం వచ్చే వాటి గురించి సూచనలిస్తాం.

-జక్కని భాస్కర్ శిక్షకుడు, క్లస్టర్ ఎగ్జిక్యూటివ్



కోటిలింగాల చరిత్రను చాటేందుకే..



కోటిలింగాల ఘనకీర్తిని భవిష్యత్ తరాలకు అందించేందుకే ఈ క్షేత్రాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయాలని సంకల్పించాం. శాతవాహనుల తొలిరాజధాని కోటిలింగాల చరిత్ర నలుదిశలా వ్యాపించేలా కృషి చేస్తాం. సీమాంధ్రుల పాలనలో కోటిలింగాల చరిత్ర పూర్తిగా మరుగున పడింది. ప్రస్తుతం ఎల్లంపలి జలాశయం బ్యాక్ వాటర్‌తో ఈ ప్రాంతంలో పుష్కలంగా నీరు చేరి బోటింగ్‌కు సౌకర్యంగా మారింది. పర్యాటకులు ఆహ్లాదకరంగా బోటింగ్ చేసేందుకు ప్రస్తుతం మూడు బోట్లు ఏర్పాటు చేశాం. కొద్ది రోజుల్లో చిల్డ్రన్ పార్క్, డీర్ పార్క్‌ను ఏర్పాటు చేస్తాం. క్షేత్రానికి దేశవ్యాప్త గర్తింపు వచ్చేలా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం.

- ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్

చలో చలో జల విహారానికి

- కోటిలింగాల వద్ద గోదావరిలో నేటి నుంచి బోటింగ్
- ప్రారంభించనున్న మంత్రి ఈటల, చీఫ్‌విప్ కొప్పుల
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- 15నిమిషాల ప్రయాణానికి పెద్దలకు రూ.50, పిల్లలకు రూ.30
- త్వరలో 'ధర్మపురి-ఎల్లంపల్లి' ప్యాకేజీ



ధర్మపురి, నమస్తేతెలంగాణ : ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న తరుణం రానేవచ్చింది. చారిత్రక ప్రాంతం కోటిలింగాల వద్ద గోదావరిలో నేటి నుంచి బోటు శికారు షురూ కానున్నది. ప్రారంభోత్సవానికి మంత్రి ఈటల రాజేందర్, ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ హాజరుకానుండగా, అధికారయంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. 'శాతకర్ణి', 'పులోమావి' పేర్లతో తిరిగే రెండు బోట్లలో 15నిమిషాల ప్రయాణానికి పెద్దలకైతే రూ.50, పిల్లలకు రూ.30గా ధర నిర్ణయించారు. త్వరలోనే 'ధర్మపురి-ఎల్లంపల్లి' ప్యాకేజీ కూడా అందుబాటులోకి వస్తుందని అధికారులు పేర్కొన్నారు.

రాష్ట్రంలో అత్యంత ప్రాచీన చారిత్రక ప్రాంతంగా గుర్తింపు పొందిన వెల్గటూర్ మండలం కోటిలింగాలలో జలవిహారానికి తరుణం ఆసన్నమైంది. ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ చొరవతో ఏర్పాటైన బోట్లతో ఈ ప్రాంతం పర్యాటక శోభను సంతరించుకోబోతున్నది. పర్యాటకశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మూడు బోట్లను ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్, చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ శనివారం ప్రారంభించనున్నారు. ఈ మేరకు వెల్గటూర్ ఎంపీపీ పొనుగోటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాట్లను పూర్తిచేశారు. ఇక్కడ ఏర్పాటు చేసిన మూడు బోట్ల విలువ దాదాపు రూ.కోటి ఉంటుందని అధికారులు వివరించారు. ఇక్కడ 'వీ' ఆకారంలో ఉండే మెకనైజ్‌డ్ బోట్, లేటెస్ట్ మోడల్ 'క్యాటరిన్ ఫాంటూన్' బోట్లతో పాటు మరో చిన్న అమెరికన్ స్పీడ్‌బోట్ చక్కర్లు కొట్టనున్నాయి. 'వీ' ఆకారంలో ఉండే మెకనైజ్‌డ్ బోట్‌కు 'శాతకర్ణి' అని నామకరణం చేయగా, దీర్ఘచతురస్రాకారంలో ఉండే 'క్యాటరిన్‌ఫాన్‌టూన్' బోట్‌కు 'పులోమావి' అని పేరు పెట్టారు. చిన్నసైజులో ఉన్న అమెరికన్ బోట్‌కు ఇంకా ప్రత్యేకంగా పేరు పెట్టలేదు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎంపీపీ, అధికారులు

త్వరలో ధర్మపురి-ఎల్లంపల్లి ప్యాకేజీ

పర్యాటకుల కోసం కోటిలింగాలలో ఏర్పాటు చేసిన శాతకర్ణి, పులోమావి బోట్లను కొద్దిరోజుల్లో ప్యాకేజీ ధర నిర్ణయించి ధర్మపురి– ఎల్లంపల్లి ప్రాజెక్టు మధ్య నడిపిస్తాం. కోటిలింగాలకు వచ్చిన పర్యాటకులు ఇటు ధర్మపురి క్షేత్రాన్ని సందర్శించుకోవడంతో పాటు అటు ఎల్లంపల్లి ప్రాజెక్టును సందర్శించవచ్చు. ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ ప్రత్యేక చొరవ చూపి, టూరిజం చైర్మన్ పేర్వారం రాములుతో మాట్లాడి ఈ బోట్ సౌకర్యాన్ని కల్పించారు. రానున్న రోజుల్లో కోటిలింగాలను గొప్ప పర్యాటకప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారు.

- జనార్ధన్, పర్యాటకశాఖ ఏజీఎం

శాతకర్ణి బోట్..

డీజిల్ ఇంధనంతో నడిచే శాతకర్ణి బోట్ 'వీ' ఆకారంలో ఉంటుంది. ఇది పురాతన మోడల్ బోట్. ఇందులో 50 మంది పర్యాటకులు గోదావరిలో జాలీట్రిప్ వేయవచ్చు. పెద్దలకు రూ.50, పిల్లలకు రూ.30 టికెట్ ధర నిర్ణయించారు. ఈ ధరలో 15 నిమిషాలపాటు గోదావరిలో బోటు శికారు చేయవచ్చు. ఏదైనా ప్రమాదం జరిగితే ముందస్తు జాగ్రత్తగా సందర్శకుల కోసం ఒక్కొక్కరికీ ఒక్కో లైఫ్‌జాకెట్ అందుబాటులో ఉంచారు. సందర్శకులు మక్కువ చూపితే ప్యాకేజీ ధరలో ఈబోట్ కోటిలింగాల నుంచి 16కిలోమీటర్ల దూరాన ఉన్న ఎల్లంపల్లి వరకూ నడుస్తుందని పర్యాటకశాఖ అధికారులు తెలిపారు. పాతమోడల్‌లో ఉన్న ఈ బోట్ విలువ ఆ సమయంలోనే దాదాపు రూ.50లక్షల వరకు ఉందని అధికారులు తెలిపారు. ఈ బోట్‌ను కొద్ది రోజులు హైదరాబాద్ హుస్సేన్‌సాగర్‌లో నడిపించారు. దీంట్లో డ్రైవర్‌తో పాటు ఇద్దరు హెల్పర్లు ఉంటారు. ఈ బోట్ దాదాపు 10అడుగుల ఎత్తు నీటిలోనే నడుస్తుంది. అందుకే దీనిని ప్యాకేజ్ ధరలో ఎల్లంపల్లి వైపు నడిపించేందుకు నిర్ణయించారు.



పులోమావి బోట్..

పెట్రోల్‌తో నడిచే ఈ క్యాటరిన్‌ఫాన్‌టూన్ బోట్‌లో 35 మంది పర్యటించవచ్చు. ఇది దీర్ఘచతురస్రాకారంలో ఉండే లేటెస్ట్ మోడల్ బోట్. ఇందులో కూడా పెద్దలకు రూ.50, పిల్లలకు రూ.30 టికెట్ ధర నిర్ణయించారు. 15నిమిషాల పాటు గోదావరిలో పర్యటిస్తుంది. ఇందులోనూ లైఫ్‌జాకెట్లను అందుబాటులో ఉంచారు. ఈ బోట్ 8 అడుగుల లోతు ప్రాంతంలో కూడా ప్రయాణిస్తుంది. దీని విలువ దాదాపు రూ.40లక్షల వరకు ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ బోట్‌లో డ్రైవర్, హెల్పర్ ఉంటారు. నీటి లోతు తక్కువ ఉండే ప్రాంతంలో కూడా నడిచే ఈ బోట్‌ను ప్యాకేజీ ధరలో రాయపట్నం, ధర్మపురి వరకూ నడిపిస్తామని అధికారులు తెలిపారు.





అమెరికన్ స్పీడ్ బోట్..

పెట్రోల్‌తో నడిచే అమెరికన్ మోడల్ స్పీడ్‌బోట్‌లో నలుగురు వ్యక్తులకు రూ.350టికెట్ ధర నిర్ణయించారు. ఒక్కరు ప్రయాణించినా అదే ధరగా వసూలు చేస్తారు. శాతకర్ణి, పులోమావి బోట్లు 15నిమిషాల్లో తిరిగే దూరాన్ని ఈ బోట్ కేవలం 6నిమిషాల సమయంలోనే తిరిగివస్తుంది. ఇందులో జాలీట్రిప్ వేసేందుకు యువత ఎక్కువ ఇష్టపడుతుంది. దీని విలువ దాదాపు రూ.10లక్షల దాకా ఉంటుందని అధికారులు వివరించారు.

వివిధ విభాగాల్లో ఎంపికైన క్రీడాకారులు

రెజ్లింగ్ : బీ నవ్య, లక్ష్మీ ప్రసన్న, శ్రీవాణి, రమ్య, ఆర్ మహేశ్, బీ రాజేశ్వరి (స్పోర్ట్స్ స్కూల్ కరీంనగర్), బీ చంద్రమౌళి, ఎస్ పవన్ (సాహితీ జూనియర్ కళాశాల).
బాస్కెట్‌బాల్ : ఏ జయంతి, ఎస్ వైష్ణవి, జీ సంధ్య (స్పోర్ట్స్ స్కూల్ కరీంనగర్),
జూడో : టీ మహేశ్ (స్పోర్ట్స్ స్కూల్ కరీంనగర్), **బాక్సింగ్ :** ఎస్ రస్వంతి (పారమిత హైస్కూల్).



చలో.. ఖేలో!

శిబిరానికి ఎంపికవుతా



ఖేలో ఇండియాతో క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్ రానున్నది. మొదటిసారే అర్హత పోటీలకు కరీంనగర్ నుంచి 13 మంది క్రీడాకారులు ఎంపిక కావడం గర్వకారణం. అందులో 8 మంది రెజ్లింగ్‌కు చెందిన వారే ఉండడం సంతోషంగా ఉంది. శిబిరంలో చోటే లక్ష్యంగా సాధన చేస్తున్నా. ఎంపిక వుతాననే నమ్మకం ఉంది.

- బీ రాజేశ్వరి, జాతీయ క్రీడాకారిణి

కోచ్‌ల తోడ్పాటుతోనే..



కోచ్‌ల తోడ్పాడుతోనే ఖేలో ఇండియా అర్హత పోటీలకు ఎంపికయ్యాం. ప్రతిరోజూ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మెరుగైన శిక్షణ ఇస్తున్నారు. అందువల్లనే ఎక్కువ మంది క్రీడాకారులు జాతీయ పోటీల్లో ప్రతిభ చాటి ఖేలో ఇండియాకు అర్హత సాధించారు. ఇప్పుడు మరింత ఎక్కువ సమయం కేటాయించి శిక్షణ ఇస్తున్నారు. పోటీల్లో రాణిస్తామనే నమ్మకం ఉన్నది.

- నవ్య, జాతీయ క్రీడాకారిణి

ఆశయంతో సాధన చేస్తున్నా



ఏడో తరగతి పూర్తి కావడంతో క్రీడా పాఠశాలలో శిక్షణ తీసుకోవడం ఇబ్బందిగా మారింది. అయినా క్రీడలపై ఉన్న ఆసక్తితో బీసీ హాస్టల్‌లో ఉంటూ అంబేద్కర్ స్టేడియంలో ప్రత్యేక శిక్షణ తీసుకుంటున్నా. కోచ్ అశోక్ సార్ బాగా శిక్షణ ఇస్తున్నారు. శిబిరంలో చోటు సంపాదించడమే ఆశయంగా సాధన చేస్తున్నా.

- ఎస్ పవన్, జాతీయ క్రీడాకారుడు

గర్వంగా ఉన్నది..



ఖేలో ఇండియా శిబిరానికి ఎంపిక కావడం గర్వంగా ఉంది. ప్రైవేట్ కళాశాలలో చదువుకుంటూనే స్టేడియంలో ఇచ్చే ప్రత్యేక శిక్షణలో పాల్గొంటున్నా. క్రీడా పాఠశాలలోనే డిగ్రీ వరకు అనుమతి లభిస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే అవకాశం ఉంటుంది.

- చంద్రమౌళి, జాతీయ క్రీడాకారుడు

కరీంనగర్ స్పోర్ట్స్ : ఒలింపిక్‌లో పతకాల సాధించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'ఖేలో ఇండియా' అర్హత పోటీలకు కరీంనగర్ క్రీడాకారులు ఎంపికై సత్తా చాటారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎంపికైన 71 మందిలో కరీంనగర్ క్రీడాపాఠశాలకు చెందినవారే 12 మంది ఉండడం విశేషం. వీరితో పాటు నగరంలోని పారమిత పాఠశాలకు చెందిన విద్యార్థిని పాల్గొననున్నది.


ఎంపిక విధానం

దేశవ్యాప్తంగా జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో టాప్-8 విభాగంలో నిలిచిన వారిని గుర్తించి అర్హత పోటీలకు ఎంపిక చేస్తారు. ఢిల్లీలో ఈ నెల 31 నుంచి ఫిబ్రవరి 7 వరకు అర్హత పోటీలకు ఎంపికైన వారి మధ్య పోటీలు నిర్వహించి, ఖేలో ఇండియా శిబిరానికి ఎంపిక చేయనున్నారు. ఈ శిబిరానికి ఎంపికైన క్రీడాకారులకు ఉజ్వలమైన భవిష్యత్ ఉంటుంది. అంతర్జాతీయ స్థాయి క్రీడా శిక్షణతోపాటు ఇతర సౌకర్యాలు కల్పిస్తారు. వారికి ప్రోత్సాహకంగా ప్రతీ ఏడాది రూ.5 లక్షల స్కాలర్‌షిప్ అందజేస్తారు.

ఎంపికైనవారికి ప్రత్యేక శిక్షణ

ఖేల్ ఇండియా ఎంపిక పోటీలకు జిల్లా నుంచి అర్హత సాధించిన వారిలో 8 మంది క్రీడాకారులు రెజ్లింగ్ విభాగంలోనే ఉండడంతో స్టేడియం ప్రాంగణంలోని ఇండోర్‌లో వారికి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. సీనియర్ రెజ్లింగ్ కోచ్, జిల్లా యువజన క్రీడాశాఖాధికారి జీ అశోక్‌కుమార్ నేతృత్వంలో శిక్షణ ఇస్తున్నారు. అర్హత పోటీలకు ఎంపిక కావడం ఆనందంగా ఉందనీ, ఢిల్లీలో జరిగే శిబిరంలో ప్రతిభ చాటి ఒలింపిక్స్ భారత్‌కు పతకం సాధించడమే లక్ష్యంగా కష్టపడతామని ఎంపికైన క్రీడాకారులు చెబుతున్నారు.

- 'ఖేలో ఇండియా' అర్హత పోటీలకు జిల్లా మెరికలు
- జిల్లా నుంచి అత్యధికంగా 13 మంది ఎంపిక
- శిబిరంలో సత్తా చాటేందుకు కఠోర సాధన
- ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు శిక్షణ
- ఎంపికైతే క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్



సత్తా చాటుతున్నారు..



కరీంనగర్ క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీల్లో సత్తా చాటుతున్నారు. ఇప్పటికే కొందరు రాష్ట్ర స్థాయిలో బంగారు పతకాలు సాధించారు. జాతీయ పోటీల్లోనూ రజత, కాంస్య పతకాలు గెలుపొందారు. ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధుల ప్రోత్సాహంతో అన్ని సౌకర్యాలు అందుతుండడం వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 71 మంది ఎంపికకాగా, జిల్లాకు చెందిన వారే 13 మంది ఉండటం గర్వకారణం.


- జిల్లా యువజన, క్రీడాశాఖాధికారి,
సీనియర్ రెజ్లింగ్ కోచ్ అశోక్‌కుమార్

కఠోర శిక్షణ తీసుకుంటున్నా



ఖేలో ఇండియా అర్హత పోటీల శిబిరానికి ఎంపిక కావడం ఆనందంగా ఉంది. రెజ్లింగ్‌లో రాష్ట్రస్థాయిలో నాలుగు బంగారు పతకాలు, జాతీయ స్థాయిలో రెండు కాంస్య పతకాలు సాధించా. జాతీయ స్థాయిలో ప్రతిభ చాటడంతో శిబిరానికి ఎంపికయ్యా. శిబిరానికి ఎంపికయ్యేందుకు కఠోర శిక్షణ తీసుకుంటున్నా.

- శ్రీవాణి, జాతీయస్థాయి రెజ్లింగ్ క్రీడాకారిణి



నేతన్నకు మెళకువలు

- పోటీ మార్కెట్‌కు అనుగుణంగా శిక్షణ
- ఉపాధితో పాటు సూచనలు, సలహాలు
- ప్రభుత్వ ప్రోత్సాహంపై కార్మికుల్లో హర్షం

చతికిలబడిన నేతన్నకు స్వరాష్ట్రంలో భరోసా కల్పిస్తున్న ప్రభుత్వం వృత్తిలో మెళకువలు తెలుసుకునేందుకు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నది. పాతకాలానికి స్వస్తి పలికి పోటీ మార్కెట్‌ను తట్టుకునేలా తీర్చిదిద్దుతున్నది. రాజన్నసిరిసిల్ల జిల్లాలో వేములవాడను క్లస్టర్‌గా ఏర్పాటుచేసి, ఆరు సంఘాల్లోని నేతన్నలకు 18 రోజులుగా నిపుణలైన శిక్షకుల ద్వారా వేములవాడ చేనేత సహకార సంఘంలో శిక్షణ ఇచ్చింది. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో నేత కార్మికుల్లో హర్షం వ్యక్తమవుతున్నది.

- వేములవాడ, నమస్తే తెలంగాణ

రాజన్నసిరిసిల్ల జిల్లాలోని వేములవాడ, మామిడిపల్లి, హన్మాజిపేట, సిరిసిల్లలోని మహేశ్వర, మార్కండేయ, జగదాంబతో కలిపి 6 చేనేత సహకార సంఘాలు ఉన్నాయి. ఇందులో 324 మంది నేత కార్మికులు ఉండగా ఇప్పటికే దాదాపు 280 మందికి పైగా ప్రభుత్వం జియో ట్యాగింగ్ కూడా చేసింది. ఇందులో వేములవాడ చేనేత సహకార సంఘం ఏడాదికి రూ.కోటికి పైగా వ్యాపారం చేస్తుండగా, మిగితా సంఘాలు దాదాపు రూ.కోటి వరకు వస్త్రాలను తయారుచేసి విక్రయిస్తున్నాయి.

పోటీ మార్కెట్‌కు అనుగుణంగా..

నేతన్నలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు వారంలో ఒక రోజు అధికారులు, ఉద్యోగులు చేనేత వస్త్రాలను ధరించాలని రాష్ట్ర చేనేత జౌళిశాఖ మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు. 'చేనేత లక్ష్మి' లాంటి కార్యక్రమాల ద్వారా వస్త్రాల విక్రయాలను ప్రోత్సహిస్తూ వచ్చారు. అయితే ఈ ప్రాంతంలో ఎక్కువగా పాలిస్టర్, తువ్వాలలు, లుంగీలు, బెడ్‌షీట్‌లు మాత్రమే తయారుచేస్తుండగా, పాత పద్ధతిని విడనాడి పోటీ మార్కెట్ తట్టుకునేందుకు మెళకువలు నేర్పిస్తున్నారు. ఇందులో మార్కెట్‌లో డిమాండ్ ఉన్న లెనిన్, జాడ షర్ట్స్, లేపాక్షి హస్తకళకు సంబంధించిన వస్త్రాలను తయారుచేసేలా శిక్షణ ఇస్తున్నారు. ఎప్పటికప్పుడు మార్కెట్‌లో మారుతున్న విధానాలతో వినియోగదారులను ఆకట్టుకునేలా కొత్త వస్త్రాలను తయారుచేయడమే కాకుండా, ఆదాయం పెంచుకునేలా సూచనలు ఇస్తున్నారు. సాధారణ పాలిస్టర్ వస్త్రానికి రూ.20 వరకు కూలీ గిట్టుబాటు అవుతుండగా, లెనిన్ లాంటి వస్త్రాలను తయారుచేయడం ద్వారా మీటర్‌కు రూ.50 నుంచి రూ.70ల వరకు వచ్చే అవకాశం ఉండడంతో ఆ దిశగా శిక్షణ అందిస్తున్నారు. దీంతో పాటు కొత్త డిజైన్లు వేసే విధానంపైనా ప్రత్యేక డిజైనర్ల ద్వారా తరగతులు నిర్వహిస్తున్నారు. రసాయనాల ద్వారా కాకుండా వ్యాట్, రియాక్ట్, సహజమైన రంగుల ద్వారా డైయింగ్‌లోనూ శిక్షణ ఇస్తున్నారు.

శిక్షణతో పాటు ఉపాధి

నేతన్నలకు శిక్షణ ఇస్తూనే పనిదినాల్లో దినసరి వేతనాన్ని చెల్లిస్తున్నారు. ఆరు సంఘాల పరిధిలోని 40 మందికి మొదటి దశలో డైయింగ్, డిజైనింగ్‌లో శిక్షణ ఇచ్చారు. ఇందులో ప్రతి రోజూ రూ.210లు అందించగా, శుక్రవారంతో ఈ శిక్షణ ముగిసింది.

మెళకువలు నేర్పించారు



చేసే పనిలో కొత్తదనాన్ని నేర్పారు. మార్కెట్‌లో వినియోగదారుడు కోరుకునే తీరును వివరిస్తూ శిక్షణలో మెళకువలు అందించారు.

-జీ రాఘవులు, చేనేత కార్మికుడు సిరిసిల్ల

శిక్షణ ఇవ్వడం అభినందనీయం



నేతన్నను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రోత్సహించ డం సంతోషంగా ఉంది. వేతనం ఇస్తూనే శిక్షణ ఇవ్వడం అభినందనీయం.

- కొక్కుల భానుచందర్, చేనేత కార్మికుడు

శిక్షణతో పాటు ఉపాధి



కొత్త పద్ధతులు నేర్పుతూనే పనిదినాల్లో వేతనం కూడా ఇచ్చారు. చేస్తున్న పనిలోనే ఆదాయం గడించేలా శిక్షణ ఇవ్వడం సంతోషంగా ఉంది.

-లింగయ్య, చేనేత కార్మికుడు వేములవాడ



చేనేత కార్మికులకు డిజైన్‌లలో శిక్షణ ఇస్తున్న నిత్యహర్షిణి

సహజ రంగులతో శిక్షణ ఇచ్చాం



హాని కలిగించని సహజ రంగులతో కొత్త వస్త్రాల తయారీపై శిక్షణ ఇచ్చాం. తక్కువ ధరకు దొరికే రంగుల ద్వారా కలిగే హానిని వివరిస్తూనే నూతన మెళుకువలు అందించాం.

- సత్యనారాయణ, డైయింగ్ శిక్షకుడు

మార్కెట్‌కు అనుగుణంగా అవగాహన



చేస్తున్న పనిలోనే పోటీ మార్కెట్‌ను తట్టుకునే విధంగా నేతన్నలకు అవగాహన కల్పించాం. వినియోగదారుడు కోరుకునే నూతన డిజైన్లు, మార్కెట్‌లో విక్రయాలు పెంచుకునే విధంగా శిక్షణ ఇచ్చాం.

-సత్యహర్షిణి, డిజైన్ శిక్షకురాలు

మూడేళ్ల పాటు ఇస్తాం



క్లస్టర్ పరిధిలోని నేతన్నలకు మూడేళ్ల పాటు నూతన మెళుకువలు అందిస్తాం. ఆర్థికంగా బలపడేలా తయారుచేస్తాం. ఎక్కువ ఆదాయం వచ్చే వాటి గురించి సూచనలిస్తాం.

-జక్కని భాస్కర్ శిక్షకుడు, క్లస్టర్ ఎగ్జిక్యూటివ్



చలో చలో జల విహారానికి

- కోటిలింగాల వద్ద గోదావరిలో నేటి నుంచి బోటింగ్ ■ ప్రారంభించనున్న మంత్రి ఈటల, చీఫ్‌విప్ కొప్పుల
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు ■ 15నిమిషాల ప్రయాణానికి పెద్దలకు రూ.50, పిల్లలకు రూ.30
- త్వరలో 'ధర్మపురి-ఎల్లంపల్లి' ప్యాకేజీ



ధర్మపురి, నమస్తేతెలంగాణ : ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న తరుణం రానేవచ్చింది. చారిత్రక ప్రాంతం కోటిలింగాల వద్ద గోదావరిలో నేటి నుంచి బోటు శికారు షురూ కానున్నది. ప్రారంభోత్సవానికి మంత్రి ఈటల రాజేందర్, ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ హాజరుకానుండగా, అధికారయంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. 'శాతకర్ణి', 'పులోమావి' పేర్లతో తిరిగే రెండు బోట్లలో 15నిమిషాల ప్రయాణానికి పెద్దలకైతే రూ.50, పిల్లలకు రూ.30గా ధర నిర్ణయించారు. త్వరలోనే 'ధర్మపురి-ఎల్లంపల్లి' ప్యాకేజీ కూడా అందుబాటులోకి వస్తుందని అధికారులు పేర్కొన్నారు.

రాష్ట్రంలో అత్యంత ప్రాచీన చారిత్రక ప్రాంతంగా గుర్తింపు పొందిన వెల్గటూర్ మండలం కోటిలింగాలలో జలవిహారానికి తరుణం ఆసన్నమైంది. ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ చొరవతో ఏర్పాటైన బోట్లతో ఈ ప్రాంతం పర్యాటక శోభను సంతరించుకోబోతున్నది. పర్యాటకశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మూడు బోట్లను ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్, చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ శనివారం ప్రారంభించనున్నారు. ఈ మేరకు వెల్గటూర్ ఎంపీపీ పొనుగోటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాట్లను పూర్తిచేశారు. ఇక్కడ ఏర్పాటు చేసిన మూడు బోట్ల విలువ దాదాపు రూ.కోటి ఉంటుందని అధికారులు వివరించారు. ఇక్కడ 'వీ' ఆకారంలో ఉండే మెకనైజ్‌డ్ బోట్, లేటెస్ట్ మోడల్ 'క్యాటరిన్ ఫాంటూన్' బోట్లతో పాటు మరో చిన్న అమెరికన్ స్పీడ్‌బోట్ చక్కర్లు కొట్టనున్నాయి. 'వీ' ఆకారంలో ఉండే మెకనైజ్‌డ్ బోట్‌కు 'శాతకర్ణి' అని నామకరణం చేయగా, దీర్ఘచతురస్రాకారంలో ఉండే 'క్యాటరిన్‌ఫాన్‌టూన్' బోట్‌కు 'పులోమావి' అని పేరు పెట్టారు. చిన్నసైజులో ఉన్న అమెరికన్ బోట్‌కు ఇంకా ప్రత్యేకంగా పేరు పెట్టలేదు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎంపీపీ, అధికారులు

కోటిలింగాల చరిత్రను చాటేందుకే..



కోటిలింగాల ఘనకీర్తిని భవిష్యత్ తరాలకు అందించేందుకే ఈ క్షేత్రాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయాలని సంకల్పించాం. శాతవాహనుల తొలిరాజధాని కోటిలింగాల చరిత్ర నలుదిశలా వ్యాపించేలా కృషి చేస్తాం. సీమాంధ్రుల పాలనలో కోటిలింగాల చరిత్ర పూర్తిగా మరుగున పడింది. ప్రస్తుతం ఎల్లంపలి జలాశయం బ్యాక్ వాటర్‌తో ఈ ప్రాంతంలో పుష్కలంగా నీరు చేరి బోటింగ్‌కు సౌకర్యంగా మారింది. పర్యాటకులు ఆహ్లాదకరంగా బోటింగ్ చేసేందుకు ప్రస్తుతం మూడు బోట్లు ఏర్పాటు చేశాం. కొద్ది రోజుల్లో చిల్డ్రన్ పార్క్, డీర్ పార్క్‌ను ఏర్పాటు చేస్తాం. క్షేత్రానికి దేశవ్యాప్త గర్తింపు వచ్చేలా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం.

- ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్

త్వరలో ధర్మపురి-ఎల్లంపల్లి ప్యాకేజీ

పర్యాటకుల కోసం కోటిలింగాలలో ఏర్పాటు చేసిన శాతకర్ణి, పులోమావి బోట్లను కొద్దిరోజుల్లో ప్యాకేజీ ధర నిర్ణయించి ధర్మపురి- ఎల్లంపల్లి ప్రాజెక్టు మధ్య నడిపిస్తాం. కోటిలింగాలకు వచ్చిన పర్యాటకులు ఇటు ధర్మపురి క్షేత్రాన్ని సందర్శించుకోవడంతో పాటు అటు ఎల్లంపల్లి ప్రాజెక్టును సందర్శించవచ్చు. ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ ప్రత్యేక చొరవ చూపి, టూరిజం చైర్మన్ పేర్వారం రాములుతో మాట్లాడి ఈ బోట్ సౌకర్యాన్ని కల్పించారు. రానున్న రోజుల్లో కోటిలింగాలను గొప్ప పర్యాటకప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారు.

- జనార్ధన్, పర్యాటకశాఖ ఏజీఎం

శాతకర్ణి బోట్..

డీజిల్ ఇంధనంతో నడిచే శాతకర్ణి బోట్ 'వీ' ఆకారంలో ఉంటుంది. ఇది పురాతన మోడల్ బోట్. ఇందులో 50 మంది పర్యాటకులు గోదావరిలో జాలీట్రిప్ వేయవచ్చు. పెద్దలకు రూ.50, పిల్లలకు రూ.30 టికెట్ ధర నిర్ణయించారు. ఈ ధరలో 15 నిమిషాలపాటు గోదావరిలో బోటు శికారు చేయవచ్చు. ఏదైనా ప్రమాదం జరిగితే ముందస్తు జాగ్రత్తగా సందర్శకుల కోసం ఒక్కొక్కరికీ ఒక్కో లైఫ్‌జాకెట్ అందుబాటులో ఉంచారు. సందర్శకులు మక్కువ చూపితే ప్యాకేజీ ధరలో ఈబోట్ కోటిలింగాల నుంచి 16కిలోమీటర్ల దూరాన ఉన్న ఎల్లంపల్లి వరకూ నడుస్తుందని పర్యాటకశాఖ అధికారులు తెలిపారు. పాతమోడల్‌లో ఉన్న ఈ బోట్ విలువ ఆ సమయంలోనే దాదాపు రూ.50లక్షల వరకు ఉందని అధికారులు తెలిపారు. ఈ బోట్‌ను కొద్ది రోజులు హైదరాబాద్ హుస్సేన్‌సాగర్‌లో నడిపించారు. దీంట్లో డ్రైవర్‌తో పాటు ఇద్దరు హెల్పర్లు ఉంటారు. ఈ బోట్ దాదాపు 10అడుగుల ఎత్తు నీటిలోనే నడుస్తుంది. అందుకే దీనిని ప్యాకేజ్ ధరలో ఎల్లంపల్లి వైపు నడిపించేందుకు నిర్ణయించారు.



పులోమావి బోట్..

పెట్రోల్‌తో నడిచే ఈ క్యాటరిన్‌ఫాన్‌టూన్ బోట్‌లో 35 మంది పర్యటించవచ్చు. ఇది దీర్ఘచతురస్రాకారంలో ఉండే లేటెస్ట్ మోడల్ బోట్. ఇందులో కూడా పెద్దలకు రూ.50, పిల్లలకు రూ.30 టికెట్ ధర నిర్ణయించారు. 15నిమిషాల పాటు గోదావరిలో పర్యటిస్తుంది. ఇందులోనూ లైఫ్‌జాకెట్లను అందుబాటులో ఉంచారు. ఈ బోట్ 8 అడుగుల లోతు ప్రాంతంలో కూడా ప్రయాణిస్తుంది. దీని విలువ దాదాపు రూ.40లక్షల వరకు ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ బోట్‌లో డ్రైవర్, హెల్పర్ ఉంటారు. నీటి లోతు తక్కువ ఉండే ప్రాంతంలో కూడా నడిచే ఈ బోట్‌ను ప్యాకేజీ ధరలో రాయపట్నం, ధర్మపురి వరకూ నడిపిస్తామని అధికారులు తెలిపారు.





అమెరికన్ స్పీడ్ బోట్..

పెట్రోల్‌తో నడిచే అమెరికన్ మోడల్ స్పీడ్‌బోట్‌లో నలుగురు వ్యక్తులకు రూ.350టికెట్ ధర నిర్ణయించారు. ఒక్కరు ప్రయాణించినా అదే ధరగా వసూలు చేస్తారు. శాతకర్ణి, పులోమావి బోట్లు 15నిమిషాల్లో తిరిగే దూరాన్ని ఈ బోట్ కేవలం 6నిమిషాల సమయంలోనే తిరిగివస్తుంది. ఇందులో జాలీట్రిప్ వేసేందుకు యువత ఎక్కువ ఇష్టపడుతుంది. దీని విలువ దాదాపు రూ.10లక్షల దాకా ఉంటుందని అధికారులు వివరించారు.

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

సంక్రాంతి శుభాకాంక్షలతో...

ఈ నెల 10న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 MM A/C ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

దేవి 70 MM A/C ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

సంధ్య 35 MM A/C ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ (2 DAYS)

SVC మహాలక్ష్మి 70 ఎంఎం - కొత్తపేట్
శాంతి 70 ఎంఎం - నారాయణగూడ
SVC మహాలక్ష్మి 35 ఎంఎం - కొత్తపేట్
SVC సంగీత - ఆర్.సి.పురం
SVC ఈశ్వర్ - అత్తాపూర్

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ
PVR పివిఆర్ - బంజారాహిల్స్
PVR పివిఆర్ ఇన్ఆర్బిట్‌మాల్-మాదాపూర్
PVR పివిఆర్ - పంజాగుట్ట
PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి
Cinépolis సినీపోలిస్-కూకట్‌పల్లి
Cinépolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ -అత్తాపూర్
BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్
BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్
సినీప్లానెట్ - కొంపల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ASIAN జిపిఆర్-కూకట్‌పల్లి
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్
ASIAN రాధిక - కాప్రా
ASIAN M CUBE - అత్తాపూర్
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ASIAN లక్ష్మీకళ -మూసాపేట్
ASIAN షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్
విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్
తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్
Cinetown సినీటౌన్ - మియాపూర్
TIVOLI టివోళి - సికింద్రాబాద్

తారకరామ - కాచిగూడ
పద్మావతి - కాచిగూడ
రామకృష్ణ - అబిడ్స్
మంజు - సికింద్రాబాద్
భ్రమరాంబ - కూకట్‌పల్లి
మల్లిఖార్జున - కూకట్‌పల్లి
శివపార్వతి - కూకట్‌పల్లి
అర్జున్ - కూకట్‌పల్లి
రాజధాని కాంప్లెక్స్ 70 ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్
వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్
శ్రీరాములు 70 - మూసాపేట్
రాఘవేంద్ర 70 - మల్కాజ్‌గిరి
రాఘవేంద్ర 35 - మల్కాజ్‌గిరి
రాఘవేంద్ర డీలక్స్ - మల్కాజ్‌గిరి
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి
శారద - కాప్రా
SVR'S శివశక్తి - కాప్రా
భుజంగ - జీడిమెట్ల
రంగ - జీడిమెట్ల

శ్రీసాయిరాజా - ముషీరాబాద్
గోకుల్ - ఎర్రగడ్డ
నాగేంద్ర - కర్మన్‌ఘాట్
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్
ఇంద్ర - కర్మన్‌ఘాట్
జ్యోతి - ఆర్.సి.పురం
శ్రీలత - ఆర్.సి.పురం
శ్రీదేవి - ఆర్.సి.పురం
శ్రీకృష్ణ - ఉప్పల్
శ్రీనివాస - ఉప్పల్
రాజ్యలక్ష్మి - ఉప్పల్
లక్ష్మీకళామందిర్ - అల్వాల్
నర్తకి - అల్వాల్
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్
సెన్సేషన్ ఇన్సోమ్నియా - ఖైరతాబాద్
శ్రీరమణ 35 - అంబర్‌పేట్
శ్రీరమణ 70 - అంబర్‌పేట్
సుష్మ - వనస్థలిపురం
సంపూర్ణ - వనస్థలిపురం
విష్ణు - వనస్థలిపురం

రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్
వైజయంతి - నాచారం
సాయిరంగ - మియాపూర్
అంబ - మెహదీపట్నం
అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌజ్
విజేత - బోరబండ
సత్యం - అమీర్‌పేట్
BR హైటెక్ - మాదాపూర్
సూపర్ - బాలాపూర్
ఆరాధన - తార్నాక
విమల్ - బాలానగర్
కళ్యాణి మూవీమ్యాక్స్ - బోయిన్‌పల్లి
యాకుత్ మహల్ - యాకుత్‌పుర
విజయలక్ష్మి - మహేశ్వరం
SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు
రుక్మిణి - పటాన్‌చెరు
వెంకట్రామ - కాచిగూడ
శ్రీరామ - బహదూర్‌పుర

గెలాక్సీ - టోలిచౌకి
యాదగిరి - సంతోష్‌నగర్
ప్రియా - మల్లేపల్లి
శ్రీదేవి - చిలకలగూడ
శ్రీప్రేమ - తుక్కుగూడ
కృష్ణ సినిమా - నాగారం
స్వప్న 70 - కాటేదాన్
స్వప్న 35 - కాటేదాన్
సంతోష్ - ఇబ్రహీంపట్నం
జగదాంబ - ఘట్‌కేసర్
జ్యోతి - ఐడిఎ బొల్లారం
కృష్ణ సినిమా - అలియాబాద్
సెలక్ట్ - మచ్చబొల్లారం
వెంకటసాయి - కీసర
లక్ష్మి - శంషాబాద్
గణేష్ - శంషాబాద్
వెంకటేశ్వర - మేడ్చల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

డైరీ ఆవిష్కరణ

